శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం

కృషి విజ్ఞాన కేంద్రం, లాం, గుంటూరు.



# కందిలో ఆధునిక యాజమాన్య పద్ధతుల అవలంబన - గ్రామీణ వ్యవసాయాన్ని మార్చే ఆధునిక విధానాలు

డా॥ యం. గంగాదేవి, డా॥ యం. యుగంధర్ కుమార్, డా॥ షేక్ యన్. మీరా, డా॥ శోభా మణి

**విత్తన శుద్ధి :** ఎకరానికి 200-400 గ్రా. రైజోబియంను విత్తనంతో కలిపి విత్తితే అధిక దిగుబడిని పొందవచ్చు. ఎండుతెగులు ఉధృతి ఉన్న ప్రాంతాలలో ట్రైకోడెర్మా విరిడిని కిలో విత్తనానికి 5 గ్రా. ఫైటోప్థోరా ఎండుతెగులు ఉన్నచో మెటలాక్సిల్ మందును కిలో విత్తనానికి 2 గ్రా.చొ॥న విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

**విత్తే పద్ధతి :** నాగలి వెంబడి గాని, సాళ్ళలో గొర్రుతో గానీ విత్తుకోవాలి.

**విత్తే దూరం :** ఖరీఫ్లో నల్లరేగడి నేలలో 150X20 లేదా 180X20 సెం.మీ (వరుసల మధ్య, మొక్కలమధ్య), ఎర్ర నేలలో 90X20 సెం.మీ రబీ లో వర్షాధారంగా 45-60X10, ఆరుతడి పంటగా 75-90X10 సెం.మీ

**ఎరువులు :-** చివరి దుక్కిలో ఎకరాకు 2 టన్నుల పశువుల ఎరువు. ఖరీఫ్ 8 కిలోలు, రబీలో 16 కిలోల నత్రజని. ఈ రెండు కాలాల్లోను 20 కిలోల చొప్పున భాస్వరం వేసుకోవాలి. అంతరపంట వేసినప్పుడు పైరును బట్టి వేసే ఎరువు మోతాదు మారుతుంది.

**నీటి యాజమాన్యం :-** ఈశాన్య ఋతుపవనాల ప్రభావం లేని ప్రాంతాల్లో రబీ కందికి 2 తేలిక పాటి తడులు ఇవ్వాలి. ఈతడులు మొగ్గ రాబోయే ముందు ఒకసారి, కాయ దశలో మరోసారి ఇవ్వాలి.

**కలుపు నివారణ అంతరకృషి :-** పెండిమిథాలిన్ 30% ఎకరాకు 1.0, - 1.5 లీటర్లు లేదా అలాక్లోర్ 50% ఎకరాకు లీటరు చొప్పున విత్తిన వెంటనే గాని మరుసటిరోజున గాని పిచికారీ చేయాలి. విత్తిన 30,60 రోజులప్పుడు గుంటకతో గాని, గొర్రుతో గాని, అంతరకృషి చేయాలి. వర్షాలు అధికంగా కురిసి కలుపు తీయుటకు వీలు కాని సమయంలో ఎకరాకు 250మి.లీ ఇమిజితా ఫిర్ మందును నాటిన 20 రోజుల తరువాత పిచికారీ చేసి వెడల్పాకు కలుపును నివారించవచ్చు.

**అంతర పంటలు :-** తక్కువ కాలపరిమితి గల మినుము, పెసర, తృణ ధాన్యాలు, వేరు శనగలను కందిలో అంతర పంటలుగా వేసుకోవచ్చు.

## సమగ్ర సస్య రక్షణ

+ వేసవిలో లోతు దుక్కులు చేసుకోవడం.
+ అవరోధ పంటల సాగు – కంది పైరు చుట్టూ 4 సాళ్ళు జొన్న / మొక్క జొన్న సాగు చేయాలి.
+ ఆకర్షక పంటలకు సాగు – కందిలో అక్కడక్కడా బంతి మొక్కలు వేసుకున్నట్లయితే శనగపచ్చ పురుగులు ఆకర్షితమై గుడ్లు పెడతాయి.
+ విత్తిన 90-100 రోజులకు చిగుళ్ళను అడుగు మేర కత్తిరించాలి. దీని వలన ప్రక్క కొమ్మలు బాగా పెరిగి గుబురుగా పెరుగుతాయి. మరియు చిగుళ్ళ మీద పెట్టిన శనగ పచ్చ పురుగు గ్రుడ్లు కూడా నిర్మూలించబడతాయి.
+ ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు ఉధృతిని గమనించి తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.
+ పక్షులను ఆకర్షించడానికి వీలుగా ఎకరానికి 20 పక్షి స్థావరాలు ఏర్పాటుచేయాలి.
+ పూ మొగ్గ దశలో గుడ్లను, తొలి దశ లార్వాలను నిర్మూలించడానికి 5% వేప గింజల కషాయాన్ని లేదా వేప సంబంధిత పురుగు మందులను రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి.
+ మారుకా మచ్చల పురుగు-నివారణకు పూమొగ్గ దశలో క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ+నువాన్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
+ శనగపచ్చ పురుగు – నివారణకు పూత/పిందె దశలో - స్పైనోశాడ్ 0.3 మి.లీ/లీ. (లేదా) థయాడికార్బ్ 1 గ్రా./లీ., (లేదా) ఫ్లూబెండియమైడ్ 0.3మి.లీ/లీ., (లేదా) క్లోరాంత్రనిలిప్రోల్ 0.3 మి.లీ/లీ. నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
+ కాయ ఈగ – నివారణకు లేత పిందె దశలో - మోనోక్రోటోఫాస్ - 1.6 మి.లీ/ప్రొఫెనోఫాస్ - 2 మి.లీ/డైమిథోయేట్ 2 మి.లీ/లీ. నీటికి పిచికారీ చేసుకోవాలి.

**పంట కోత మరియు నిల్వ :-** అన్ని కాయలు ఎండిన తర్వాతనే కంది పంటను కోయాలి. ఎందుకనగా పూత 2 నెలల వరకు పూస్తూనే ఉంటుంది.ఎండిన తర్వాత కట్టెలతో కొట్టికాయల నుండి గింజ వేరు చేయాలి. కందులను బూడిద కలిపి గాని, వేప ఆకులు కలిపి గాని నిల్వ చేస్తారు. నిల్వచేసేటప్పుడు ఆశించకుండా ఉండేందుకు బాగా ఎండ బెట్టాలి.

## కందిలో ఆధునిక యాజమాన్య పద్ధతులు

కంది పంట ఆంధ్రప్రదేశ్లో దాదాపు 8.72 లక్షల ఎకరాల్లో సాగుచేయబడుతూ, 1.38 లక్షల టన్నుల ఉత్పత్తి నిస్తుంది. ఎకరాకు 153 కిలోల సరాసరి దిగుబడినిస్తుంది. ప్రత్తి, మిరప, పొగాకులకు ప్రత్యామ్నాయంగా అలాగే పెసర, మినుము, సోయాచిక్కుడు, వేరుశనగ లాంటి పైర్లతో మిశ్రమ పంటగా కందిని ఖరీఫ్ పండించవచ్చు. కందిని సాధారణంగా తొలకరిపంటగా అనేక ఇతర పంటలతో కలిపి మిశ్రమ పైరుగా సాగు చేయవచ్చు. నీటి వసతి ఉన్న ప్రాంతాలలో తొలకరిలో స్వల్పకాలిక పంటలు (పెసర, మినుము లాంటివి) వేసుకుని రెండవ పంటగా కంది వేసుకోవచ్చు. అయితే అక్టోబరు తర్వాత కంది విత్తకూడదు.

## మన రాష్ట్రంలో తక్కువ దిగిబడికి కారణాలు :

1. తక్కువ భూసారం కలిగిన తేలిక నేలల్లో సాగుచేయడం.,
2. నాణ్యమైన విత్తనాలు దొరకక పోవడం
3. పైరు కీలక దశలో బెట్టకు గురికావడం
4. సిఫార్సు చేసిన యాజమాన్య పద్ధతులు పాటించకపోవడం
5. సరైన సమయంలో సస్యరక్షణ చేపట్టకపోవడం

| రకం | పటంకాలం | దిగుబడి | గుణగుణాలు |
|---|---|---|---|
| కృష్ణ కంది ఎల్.ఆర్.జి. -105 | ఖరీఫ్ / రబీ 170-180 | 22-25 క్వింటాలు / హెక్టర్ | ఎండు తెగులును మరియు వెర్రి తెగులును కొంత వరకు తట్టుకొంటుంది. గింజలు లావుగా ఉంటాయి. మధ్య కాలిక రకం. అంతర పంటలకు అనువైనది. పూత పసుపు రంగులో ఉంటుంది. కాయ ఆకుపచ్చ రంగులో ముదురు రంగు మచ్చలుంటాయి. |
| పల్నాడు ఎల్ఆర్జి -30 | ఖరీఫ్ 170-180 రబీ 120-130 | 8-10 | మొక్క గుబురుగా పెరిగి కాపు మీద ప్రక్కలకు వాలి పోతుంది. పువ్వులు పసుపు ఉంటాయి. గింజలు మధ్యస్థ లావుగా గోధుమ రంగులో ఉంటాయి.మన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అనువైన రకం. రబీకి కూడా అనుకూలం. ఎండు, వెర్రి తెగుళ్లను తట్టుకోలేదు. |
| ఎల్ఆర్జి -38 | ఖరీఫ్ 170 రబీ 120-130 | 8-10 | మొక్కలు ఎత్తుగా గుబురుగా పెరుగుతాయి. పువ్వులు పసుపు పచ్చగా ఉంటాయి గింజలు లావుగా గోధుమ వర్ణంలో ఉంటాయి. రబీకి కూడా అనుకూలం. |
| ఎల్ఆర్జి -41 | ఖరీఫ్ 180 రబీ 120-130 | 8-10 | పైరు ఒకేసారి పూతకు రావటం వలన కొమ్మలు వంగుతాయి. శనగపచ్చ పురుగును బాగా తట్టుకొంటుంది. నల్లరేగడి భూములకు అనుకూలం నీటి వసతి తో తేలికపాటి భూములో కూడా పండించవచ్చు. |
| ఎల్ఆర్జి -52 | ఖరీఫ్ 155-160 | 8-9 | ఎండు తెగులును మరియు వెర్ర తెగులును కొంత వరకు తట్టుకొంటుంది. గింజలు లావుగా ఉంటాయి. మధ్యకాలిక రకం. రబీ, ఖరీఫ్కి అనువైనవి. |
| ఎల్ఆర్జి -105 | ఖరీఫ్ 160-170 | 9-10 | ఎండు తెగులును మరియు వెర్ర తెగులును కొంత వరకు తట్టుకొంటుంది. గింజలు లావుగా ఉంటాయి. మధ్యకాలిక రకం. రబీ, ఖరీఫ్కి అనువైనవి. అంతర పటలకు అనువైనది పూత పసుపు రంతగులో ఉంటుంది. కాయ ఆకుపచ్చ రంగులో ముదురు రంగు మ్యాచ్లు ఉంటాయి. |
| లక్ష్మి ఐ.సి.పి.ఎల్ 85063 | ఖరీఫ్ /రబీ 160-120 | 7-8 | చెట్టు గుబురుగా వుండి ఎక్కువ కొమ్మలు కలిగి వుంటాయి. ఎండు తెగులును కొంత వరకు తట్టుకొంటుంది. రబీలో విత్తినపుడు ప్రధానమైన కొమ్మలు విడిగా ఎక్కువగా గింజలు లావుగా ముదురు గోధుమ వర్ణంలో ఉంటాయి. |
| ఆషా ఐ.సి.పి. ఎల్ 87119 | ఖరీఫ్ 170-180 | 7-8 | మొక్క నిటారుగా గుబురుగా పెరుగుతుంది. ఎండు మరియు వెర్రి తెగుళ్ళను తట్టుకొంటుంది, గింజలు ముదురు గోధుమ రంగులో లావుగా ఉంటాయి |




**SRI VENKATESWARA VETERINARY UNIVERSITY**

**KRISHI VIGYAN KENDRA LAM FARM, GUNTUR**

ICAR - Agricultral Technology Application Research Institute (ATARI)

Zone-X, CRIDA Campus, Santho Nagar, Hyderabad - 500059